## బీఆర్ఎస్ గెలుపు ఖాయం

**చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి**



అనంతపద్మనాభస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్

వికారాబాద్, నవంబర్ 8 : నామినేషన్ వేసేందుకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా వర్షం కురువడంతో దేవతలే దీవించారని చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో రెండు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అంతకుముందు అనంతపద్మనాభస్వామి ఆలయంలో చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయంలో రెండు సెట్ల నామినేషన్ పత్రాలను నియోజకవర్గ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. వర్షం పడడం శుభ సూచకమని, దేవతలే ఆశీర్వదించారన్నారు. సీఎం కేసీఆర్ గత 9 ఏండ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలు అంటూ తిరుగుతున్నా ప్రజలు ఎవరూ నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. మారుమూల గ్రామాల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడం ఖాయమన్నారు. కేసీఆర్, కేటీఆర్ మన వెంట ఉన్నారని వారితోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఇందుకు బీఆర్ఎస్ శ్రేణులు కంకణబద్ధులై బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్, ఆయన సతీమణి డాక్టర్ సబిత, కౌన్సిలర్లు పుష్పలతారెడ్డి, అనంత్‌రెడ్డి, గోపాల్, పార్టీ మండల అధ్యక్షుడు కమాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, నాయకులు హఫీజ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న నామినేషన్ల పర్వం

- నామినేషన్లు వేసిన బీఆర్ఎస్ వికారాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్, తాండూరు అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డి, పరిగి అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి
- అంతకుముందు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అభ్యర్థులు
- తాండూరులో 12 మంది 13, పరిగిలో ఐదు గురు ఆరు నామినేషన్లు దాఖలు

తాండూరు, నవంబర్ 8: తాండూరులో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం కొనసాగుతున్నది. ఐదు రోజుల్లో 12 మంది అభ్యర్థులు 13 సెట్ల నామపత్రాలను దాఖలు చేసినట్లు తాండూరు ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రావు తెలిపారు. బుధవారం బీఆర్ఎస్ నుంచి పంజుగుల రోహిత్‌రెడ్డి మొదటి సెట్ నామినేషన్‌ను భార్య ఆర్తిరెడ్డి, తల్లి ప్రమోదినీదేవితో పాటు బీఆర్ఎస్ నాయకులు పురుషోత్తంరావు, విజయ్‌కుమార్‌తో కలిసి వేశారు. గురువారం రెండో సెట్ నామినేషన్ వేసేందుకు 50 వేలకు పైగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో ర్యాలీగా వస్తున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు తాండూరు అసెంబ్లీ ఎమ్మెల్యేకు పోటీ చేసేందుకు బీఆర్ఎస్ నుంచి పి.రోహిత్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి బి.మనోహర్‌రెడ్డి, బీఎస్పీ నుంచి బి.చంద్రశేఖర్, ఏడీఆర్‌పీ నుంచి పి.అజయ్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులు 8 మంది నామినేషన్లు వేశారు. నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



బీఆర్ఎస్ తరఫున నామినేషన్ వేస్తున్న తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి పంజుగుల రోహిత్‌రెడ్డి

## ప్రజలే బలం.. కార్యకర్తలే బలగం

**పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి**




నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి

పరిగి, నవంబర్ 8 : ప్రజలే నా బలం.. కార్యకర్తలే నా బ లగమని పరిగి నియోజకవర్గ బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నా రు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా బుధవారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు. పరిగి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయకుమారికి ఆయన రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు. అంతకుముందు అ నంతగిరి అనంతపద్మనాభస్వామి వారి సన్నిధిలో నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కులకచర్ల మండలం పాంబండ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని నామినేషన్ పత్రాలు స్వామి వారి సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. నామినేషన్ దాఖలుకు వెళ్లే ముందు మహేశ్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి తండ్రి, మాజీ డిప్యూటీ స్పీకర్ కొప్పుల హరీశ్వర్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించి తల్లి గిరిజమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడారు. సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే రాష్ర్టానికి శ్రీరామ రక్ష అని అన్నారు.

**పరిగిలో 6 నామినేషన్‌లు దాఖలు**

పరిగి అసెంబ్లీ నియోజకవర్గంలో బుధవారం ఆ రు నామినేషన్లు దాఖలయ్యాయి. బీఆర్ఎస్ అ భ్యర్థి కె.మహేశ్‌రెడ్డి రెండు సెట్ల నామినేషన్లు, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ తమ్మన్నగారి రాంమోహన్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మారుతీకిరణ్ బూనేటి, స్వతంత్ర అభ్యర్థులు జి.మల్లేశంగౌడ్, బేరి రాంచందర్‌యాదవ్ ఒక్కో సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయకుమారి తెలిపారు.

## రంగారెడ్డి జిల్లాలో 20 నామినేషన్లు దాఖలు

ఇబ్రహీంపట్నం, నవంబర్ 8 : రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, చేవేళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో బుధవారం 20 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎమ్మెల్యేలుగా బరిలోకి దిగుతున్న అభ్యర్థులు తమ నామినేషన్లను ఆయా ఆర్డీఓ కార్యాలయాల్లో రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఇబ్రహీంపట్నంలో ఇండిపెండెంట్ అభ్యర్థి శంకర్‌రెడ్డి కొత్త, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి గొరిగె మల్లేశ్, కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి, బీజేపీ అభ్యర్థి నోముల దయానంద్ నామినేషన్లు వేశారు. చేవేళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి సున్నం వసంతం నామినేషన్ వేశారు. మహేశ్వరం నియోజక వర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, స్వతంత్ర అభ్యర్థి కన్నాల శ్రీకాంత్, తెలంగాణ రిపబ్లిక్ పార్టీ అభ్యర్థి నర్సింహారెడ్డి, జైమహా భారత్ పార్టీ అభ్యర్థి హుమా అబ్బాసి నామినేషన్లు వేశారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా వినయ్ కుమార్ సారా, బీజేపీ అభ్యర్థిగా అందె బాబయ్య, స్వతంత్ర అభ్యర్థిగా మటం శశిదర్, ధర్మ సమాజ్ పారీ అభ్యర్థిగా మంచాల బిక్షపతి నామినేషన్లు వేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి గుర్కా జైపాల్ యాదవ్, ఇండియా ప్రజా బంధు పార్టీ అభ్యర్థిగా విసన్నకర్ర అమర్‌నాథ్, స్వతంత్ర అభ్యర్థులుగా రేఖ్యా, మంగల్‌పల్లి హనుమదాస్, భారత చైతన్య యువజన పార్టి అభ్యరి బాడెపల్లి రాజు గౌడ్ నామినేషన్లు వేశారు. గురు, శుక్రవారాలలో మరిన్ని నామినేషన్లు దాఖలు కానున్నాయి. నేడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి భారీ ఎత్తున ర్యాలీతో వెళ్లి నామినేషన్ వేయనున్నారు.

# అందరూ సహకరించాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి

- ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా మద్యం, డబ్బు తరలించొద్దు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్, నవంబర్ 8 : శాసనసభ ఎన్నికల దృష్ట్యా అక్రమంగా మద్యం, డబ్బు తరలించకుండా అందరూ సహకరించాలని వికారబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నారాయణ రెడ్డి కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎస్పీ కోటిరెడ్డితో కలిసి కర్ణాటక రాష్ట్రం కలబుగిరి జిల్లా కలెక్టర్, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి, నారాయణపేట జిల్లా కలెక్టర్లు ఎస్పీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర సరిహద్దు జిల్లాలైన వికారాబాద్, సంగారెడ్డి, నారాయణపేట జిల్లాల్లో శాసనసభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఏడు కర్ణాటక రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల వద్ద పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అక్రమంగా మద్యం, డబ్బు తరలించకుండా చూడాలన్నారు.

**పటిష్టమైన నిఘా..**

ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ గతంలో కర్ణాటక శాసనసభ ఎన్నికలలో ఏడు చెక్ పోస్టుల వద్ద ఎలాంటి అక్రమ తరలింపులు జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఈసారి తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కర్ణాటక చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. మద్యం, డబ్బు, గంజాయి తరలించకుండా కలబురిగి కలెక్టర్, ఎస్పీలు సహకరించాలని కోరారు. కలబురిగి కలెక్టర్ మాట్లాడుతూ కర్ణాటక నుంచి ఎలాంటి మద్యం, డబ్బు, గంజాయి తరలించకుండా చెక్ పోస్టుల వద్ద 24 గంటల గట్టి నిఘా ఏర్పాటు చేసి సహకరిస్తామన్నారు.

**వేగంగా ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ**

అనంతరం ఎపిక్ కార్డుల పంపిణీపై పోస్టల్ అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం సమీపిస్తున్నదని, జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజక వర్గాలకు సంబంధించిన కొత్త ఓటరు గుర్తింపు కార్డులు 1.20 లక్షలు వేగవంతంగా పంపిణీ చేయాలన్నారు. ఈ నెల 20 లోపు ఓటర్లు అందరికీ ఎపిక్ కార్డులు అందజేసేందుకు రెవెన్యూ అధికారుల సహకారంతో వేగవంతంగా పంపిణీ చేయాలని సూచించారు. సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి కృష్ణన్, వ్యయ మాడల్ అధికారి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

**వేగవంతంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ**

పరిగి : అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పనులను వేగవంతం చేయాలని వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పరిగిలోని మార్కెట్‌యార్డులో నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లలో చేపడుతున్న పనులను ఎస్పీ కోటిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో అన్ని సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. టాయిలెట్స్ సౌకర్యాలతోపాటు నీటి సరఫరా ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది, పోలింగ్ ఏజెంట్లకు వాహనాల పార్కింగ్ స్థలానికి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని సదుపాయాలతో మీడియా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి ఉల్లంఘనలకు పాల్పడిన ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించి నామినేషన్ల ప్రక్రియపై రిటర్నింగ్ అధికారి విజయకుమారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, ఆర్అండ్‌బీ డిప్యూటీ ఈఈ బి.సురేందర్, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలోనే తండాల ప్రగతి



సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్

కొడంగల్, నవంబర్ 8 : తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ హయాంలోనే తండాల అభివృద్ధి జరిగిందని గిరిజన విద్యార్థి సంఘం జా తీయ అధ్యక్షుడు ఇందల్ రాథోడ్ తెలిపారు. బుధవా రం స్థానిక మంజునాథ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తండాలు చాలా అధ్వాన్నం గా ఉండేవని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే తండాలకు, గిరిజనులకు మంచి గుర్తింపు లభించిందన్నారు. ప్రతి 500 జనాభా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి రాజ్యాధికారాన్ని అప్పజెప్పారన్నారు. గిరిజనుల అభ్యున్నతి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యపడిందన్నారు. ఉమ్మడి పాలనలో తండాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమాన్ని ఎవరూ పట్టించుకోలేదని, కేవలం ఎన్నికల సమయంలోనే గిరిజనులను పలకరించే వారని ఆరోపించారు. ప్రత్యేకంగా గురుకులాలను ఏర్పాటు చేసి, ప్రతి విద్యార్థిపై రూ.లక్ష వరకు వెచ్చించి కార్పొరేట్ తరహా వసతులతో పాటు మెరుగైన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులతో కొడంగల్ రూపురేఖలు మారాయని తెలిపారు. తండాల్లో పర్యటించి గిరిజనుల సమస్యలను పరిష్కరించారని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే వారిని మనం గెలిపించుకుందామని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బంజార, గిరిజన విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి రోహిత్ నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధీర్ నాయక్, భరత్‌నాయక్, గిరిజన విద్యార్థి సంఘం కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, బీఆర్ఎస్ నాయకులు, మల్లేశ్‌నాయక్, రాజూనాయక్, శ్రీధర్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.